## ఎంపీ వద్దిరాజుకు

# అపురూప చిత్రం





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

ప్రముఖ చిత్రకారుడు కందునూరి వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు పెయింటింగ్ బహుకరించారు. ఆయిల్ కలర్స్ ఉపయోగించి తన స్వహస్తాలతో కలియుగ ఇష్టదైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి పెయింటింగ్ వేసి గొప్ప దైవభక్తులు ఎంపీ రవిచంద్రకు గురువారం సాయంత్రం అందజేశారు. ఆకర్షణీయంగా ఉన్న ఈ పెయింటింగ్ లో శ్రీమహావిష్ణువు, శ్రీవెంకటేశ్వర స్వామి మూర్తి, గరుడ వాహనం, భూమండలం, కమలం, అనంతవిశ్వం ఇలా సకల లోకాలకు మూలం అయిన స్వామి వారిని చిత్రీకరించారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులుపేట మండలం కొమ్ములవంచ వాస్తవ్యులు భారతమ్మ-స్వర్గీయ రాములు కుమారుడు వెంకటేశ్వర్లు చిన్నతనం నుంచి చిత్రలేఖనం, పెయింటింగ్ పై మక్కువ పెంచుకుని హైదరాబాద్ జేఎన్టీయూ నుంచి బీఎఫ్ఏ పట్టా పొందారు. ఇంతకుముందు వెంకటేశ్వర్లు ఎంపీ రవిచంద్ర ముఖచిత్రాన్ని పెన్సిల్ ఉపయోగించి అపురూపంగా చిత్రీకరించి బహుకరించడం జరిగింది. అద్భుతంగా చిత్రీకరించిన శ్రీవెంకటేశ్వర స్వామి పెయింటింగ్ ను స్వీకరించిన ఎంపీ వద్దిరాజు చిత్రకారుడు కందునూరి వెంకటేశ్వర్లను అభినందించి శాలువాతో సత్కరించి తన ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సన్నిహితులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు,మరికల్ పోత సుధీర్ కుమార్ తదితరులు ఆయన్ను అభినందించారు. వెంకటేశ్వర్లు పెయింటింగ్, చిత్రలేఖనం ఎంపీ వద్దిరాజు క్యాంప్ కార్యాలయాన్ని సందర్శించి వారందరిని విశేషంగా ఆకట్టుకుంది.

